కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 28, జూలై 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## మధిర ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు




4 లో

# మళ్లీ పెరిగిన గోదావరి

- తూరిబాక, గంగోలు పర్ణశాల గ్రామాల వద్ద రహదారి పైకి చేరిన గోదావరి వరద నీరు
- సున్నం బట్టి, పర్ణశాలను గ్రామాలను చుట్టుముట్టిన గోదావరి వరద
- పర్ణశాలలో బోటు ఏర్పాటు చేయక వరద నీటిలోనే రాకపోకలు సాగించిన గ్రామస్తులు భక్తులు
- స్వల్పంగా నీట మునిగిన పత్తి పొలాలు
- వరదతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం

2 లో



ప్రొ॥ రమేష్ పేరంపల్లి
సెల్ : 9848717245
సహస్ర ఎంటర్ ప్రైజెస్
బిల్డింగ్ లికెజ్ చేయబడును | కెమికల్ సప్లయ్ చేయబడును
MYK LATICRETE
FOSROC
Fosroc Nithoboand Sbr Latex
Fosroc Nithoboand SBR 300
Fosroc Conflast WL
Fosroc Brush Boand RFX
Fosroc Roofguard
Fosroc Rendra Plug
Fosroc Conbextra GP -2
Myk Latigrete Sp-100
Efoxy All Colours
Myk Tile Adhesive
Myk Laticrete 305,315
Myk Laticrete All Colours
Myk Arment All Chemicals
సెల్ : 9848717245
ఎన్.టి.ఆర్ సర్కిల్, బైపాస్ రోడ్,డిటిడిసి కోరియర్ ప్రక్కన, ఖమ్మం

# మళ్లీ పెరిగిన గోదావరి



- తూరిబాక, గంగోలు పర్ణశాల గ్రామాల వద్ద రహదారి పైకి చేరిన గోదావరి వరద నీరు
- సున్నం బట్టి, పర్ణశాలను గ్రామాలను చుట్టుముట్టిన గోదావరి వరద
- పర్ణశాలలో బోటు ఏర్పాటు చేయక వరద నీటిలోనే రాకపోకలు సాగించిన గ్రామస్తులు భక్తులు
- స్వల్పంగా నీట మునిగిన పత్తి పొలాలు
- వరదతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం









**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** గోదావరి వరద మళ్లీ పెరుగుతుంది. ఎగువ ప్రాంతాలలో. చత్తీస్గడ్ రాష్ట్రంలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో గోదావరికి అనుబంధ నదులైన తాళి పేరు నదితో పాటు అనేక వాగులు వంకలు ఉదృతంగా పొంగి పోరలడంతో ఆ వరద నీరు గోదావరిలో చేరి శుక్రవారం సాయంత్రం నుండి గోదావరి మళ్లీ పెరిగింది గడచిన 22 23 తేదీలలో ఈ ఏడాదిలలో మొదటిసారిగా గోదావరి వరద పెరిగి 51 అడుగుల వరకు గోదావరి వరద పెరిగి తగ్గు ముఖం పట్టింది వారం రోజుల వ్యాధిలోని మళ్లీ గోదావరి వరద పెరిగింది ఈ గోదావరి వరద ఉధృతితో దుమ్ముగూడెం మండలంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలకు వెళ్ళు మార్గంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రహదారిపై గోదావరి వరద నీరు చేరడంతో పర్ణశాల గ్రామానికి కూడా రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామపంచాయతీ అధికారులుగాని రెవెన్యూ అధికారులు గాని పర్ణశాల వద్ద బోటు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్తులు పర్ణశాల గుడికి వచ్చే భక్తులు భక్తులు నడుములోతు గోదావరి వరద నీటిలోనే రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు మరోపక్క గోదావరి వరదతో భైరాగుల పాడు సున్నం బట్టి గ్రామల మధ్య రహదారని భారీగా వరద నీరు ముంచెత్తడంతో సున్నం బట్టి గ్రామానికి బాహ్య ప్రపంచాన్నితో సంబంధాలు నిలిచిపోయాయి ప్రస్తుతం ఆ గ్రామం జల దిగ్ధం లో వుంది గోదావరి ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నందున గ్రామ ప్రజలను మంగుబాయి బాడవ ప్రభుత్వ జరిగిన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించడానికి అధికారులు సన్నద్ధం అవుతున్నారు దుమ్ముగూడెం పోలీసులు గోదావరి ముంపుకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపై తూరీబాక బ్రిడ్జి వద్ద , గంగోలు బుర్ర వేముల గ్రామాల మధ్య భారీగా గోదావరి వరద నీరు చేరడంతో భద్రాచలం చర్ల ప్రయాణ రాకపోకలు పూర్తిగా స్పందించాయి దీంతోపాటు తూరిబాక. పర్ణశాల ప్రధాన రహదారుల వద్ద భారికేడ్లు ఏర్పాటు చేసి ఆ మార్గం వైపు ప్రజలను అనుమతించట్లేదు నర్సాపురం తూరిబాక ప్రాంతాలలో స్వల్పంగా పత్తి పంటలు నీడ మునిగాయి భక్తులు అత్యంత భక్తి భావంతో చూసే సీతమ్మ వారి నార చీరల గుర్తుల ప్రాంతం జలమయం అయింది.

పర్ణశాలకు వాహన రాకపోకలు స్తంభించడంతో భక్తులు రాక చిరు వ్యాపార దుకాణాలు మూతపడి పర్ణశాల గ్రామం నిర్మాన్యాషంగా మారింది. గోదావరి వరద జరుగుతుండడంతో మండల అధికార యంత్రాంగం అప్రమత్తమయింది ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తినట్టం జరగకుండా ఉండేందుకు అధికారుల బృందం గోదావరి వరద చుట్టుముట్టిన సున్నం బట్టి పర్ణశాల గ్రామాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు గోదావరి పెరుగుదల ఇలాగే కొనసాగితే పునరావాస కేంద్రాలకు తరడి వెళ్లడానికి సిద్ధపడాలని ప్రజలను సిద్ధం చేశారు విద్యుత్ శాఖ అధికారులు పర్ణశాల విద్యుత్ సబ్ స్టేషన్ గోదావరి వరద ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున అప్రమత్తమై విద్యుత్ను నిలిపివేయడానికి సంసిద్ధంగా ఉన్నారు మరోపక్క వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గర్భిణీ స్త్రీలను వ్యాధిగ్రస్తులను వైద్యం అందుబాటులో ఉండేలా వారిని తరలించడానికి తగిన ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి నుండి శనివారం సాయంత్రం వరకు కొంత వేగంగా పెరిగిన గోదావరి శనివారం సాయంత్రానికి నిలకడగా ఉంది.





# మధిర జి.వీ అకాడమీలో ఘనంగా విద్యార్థి ఎన్నికల ప్రక్రియ

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మదిర స్థానిక జి.వీ అకాడమీ లో శనివారం విద్యార్థి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించారు.3 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు తరగతి ప్రతినిధి ని విద్యార్థులు ఎన్నుకున్నారు.అదేవిధంగా పాఠశాల స్థాయిలో ఆడపిల్లలు అందరూ కలిసి హెడ్ గర్ల్ ని ఎన్నుకున్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులందరూ హెడ్ బాయ్ ని ఎన్నుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ తేరాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ శ్రీ వెంపటి గోపీచంద్ మాట్లాడుతూ విద్యార్థి ఎన్నికలు విద్యార్థి జీవితంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది విద్యార్థులకు వారి జీవితంలో ప్రారంభంలో ప్రజాస్వామ్యం యొక్క శక్తిని పరిచయం చేయడం మరియు ప్రదర్శించడం. చాలా మంది రాజకీయ నాయకులు విద్యార్థుల ఎన్నికలను భవిష్యత్ రాజకీయ నాయకులు, నాయకులు మరియు రాజనీతిజ్ఞులకు శిక్షణా మైదానంగా భావిస్తారు అని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు



నియామక పత్రాలు అందజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత వారం రోజులుగా జరుగుతున్న ఈ ఎన్నికల ప్రక్రియ లో నోటిఫికేషన్ విడుదల, నామినేషన్, నామినేషన్ ఉపసంహరణ, తుది అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ఎన్నికల ప్రచారం, ఎన్నికలు ఇలా సాధారణ ఎన్నికల వలె విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు క్రమబద్ధమైన విధానంలో నిర్వహించినాము అని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.తరగతి మరియు పాఠశాల స్థాయిలో విద్యార్థులు సమస్యలు, విద్యాభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు. కొంతమంది విద్యార్థులు విలేకరుల పాత్రలు కూడా పోషించి వారి టాలెంట్ను నిరూపించారు. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ శ్రీమతి సాదినేని రాజేశ్వరి, బ్రాంచ్ హెడ్ ఎమ్.డి.నహర్ సుల్తానా, ఇతర ఉపాధ్యాయునీ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న: ఎస్ఐ సంధ్య

- **చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యము అంతే ముఖ్యం : పట్టణ ఎస్సై సంధ్య**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం చేసిన మధిర పట్టణ ఎస్సై సంధ్య. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలు దాటికి గురవుతున్న కాలేజీ విద్యార్థులు మరియు విద్యార్థునులు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య స్వయంగా డోజర్ నడిపి డోజర్ తో గడ్డి శుభ్రం చేయడం జరిగింది. మధిర మున్సిపాలిటీ పరిధిలో గల గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు శనివారం అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మధిర పట్టణ ఎస్ఐ సంధ్య కాలేజీ ను సందర్శించి స్టూడెంట్స్, కాలేజీ యాజమాన్యంతో అబ్దుల్ కలాంకి ఘనంగా నివాళులు అర్పించారు. కాలేజీ పరిసరాలను గమనించి కాలేజీ స్టూడెంట్స్ తో,పోలీస్ సిబ్బందితో కలిసి శ్రమదానం చేసి కాలేజీ గ్రౌండ్ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా కాలేజీ పిల్లలతో పాటు స్వయంగా గడ్డి పీకుతూ అలాగే విద్యార్థులతో కలిసి కాలేజీ గ్రౌండ్ ను శుభ్రం చేయడం జరిగింది. మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే







అనారోగ్యానికి గురికాకుండా ఉండటం జరుగుతుందని టౌన్ ఎస్ఐ సంధ్య పేర్కొన్నారు. మనిషికి చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైన భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కాలేజీ యాజమాన్యం, కాలేజీ విద్యార్థులు టౌన్ ఎస్ఐ సంధ్యను అభినందనలు తెలియజేశారు.

# మధిర నూతన తాహాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాంబాబు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు నిన్న జిల్లాలోని పలువురు తాహాసిల్దార్లు బదిలీ కాగా వారిలోని కొనిజర్ల నుండి మధిర తహసిల్దార్ బదిలీపై వచ్చిన రాంబాబు శనివారం మధిర నూతన తాహాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇదే మండలంలో తహసీల్దారుగా పనిచేసిన రాంబాబు మరల మధిర మండల తహసీల్దారుగా రావడం విశేషంగా చెప్పుకోవచ్చు. గతంలో చాలా కాలం పని చేసిన తహసిల్దార్ రాంబాబుకు మండలంలో ప్రజలందరూ సురపరిచితులే. తహసిల్దార్ కార్యాలయంలో జరిగే పనులలో జాప్యం లేకుండా పనులు చేస్తారనే నానుడి కొత్త తహసిల్దార్ కు ఉంది. అలాగే విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు గాని కుల ధ్రువీకరణ పత్రాలు గాని ఎటువంటి ఆలస్యం లేకుండా వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గతంలో పనిచేశారని ప్రజల్లో నమ్మకం ఉంది. మండల కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు తన పరిధిలో ఎటువంటి జాప్యం లేకుండా వారికి కావలసిన పనులు పూర్తి చేస్తారని ప్రజల నమ్మకం. అలాగే మండలంలో జరిగే అనేక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారనే పేరు కొత్త తహసిల్దారు రాంబాబుకు ఉంది. ఇప్పుడున్న పదవీకాలంలో మధిరకు నూతనంగా వచ్చిన తహసీల్దారుకు మధిర ప్రజలు స్వాగతం తెలుపుతున్నారు.

# ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టుల ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

- **ఐజేయు జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్..**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** ఏజన్సీ మండలాలలోని వర్కింగ్ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గార్ల మండల కేంద్రంలో ఐజేయు మండల కన్వీనర్ రూపన్ శంకర్, కో కన్వీనర్ నేలం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తోడేటి రాము గౌడ్ పాల్గొని







మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కల్పించి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని , జర్నలిస్టుల కుటుంబాలకు ఉచితంగా విద్య, వైద్యం,ప్రయాణం కల్పించాలని, నిలిచిన రైల్వే ప్రయాణ సౌకర్యం కలిపించాలని వివిధ డిమాండ్లతో సంబంధిత తహసీల్దార్ రవీందర్ కు వినతిపత్రం అందించారు. రాము మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించి, రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కొండల్ రావు, మాదా శ్రీకాంత్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, దువ్వ సతీష్, ఎడ్ల రాజశేఖర్, తేజవత్ తరుణ్, ఈశ్వర లింగం, వజ్రం నాగేశ్వరరావు, పిడుగు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర ప్రభుత్వ హాస్పటల్ నందు ఓపి రిజిస్టర్లు పరిశీలించారు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. మందులు వ్యాక్సిన్లు టీకాలు సకాలంలో రోగులకు అందుతున్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులను వారి ఆరోగ్యం చికిత్స మరియు వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు, మండల మరియు టౌన్ పార్టీ సెక్రటరీలు బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ యన్నంశెట్టి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్, నాయకులు బొగ్గుల వీరారెడ్డి, బోయపాటి వెంకటేశ్వర్లు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు

## అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న భూత వైద్యున్ని పట్టుకున్న దుమ్ముగూడెం పోలీసులు

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** అమాయక ప్రజలను భూత వైద్యుడునని నమ్మించి డబ్బులు వసూలు చేస్తూ బురిడీ కొట్టిస్తున్న ఓ బూత వైద్యుని దుమ్ముగూడెం పోలీసులు శనివారం పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట కు చెందిన రేపల్లె తిరుపతి అనే వ్యక్తి భూత వైద్యం చేస్తానని అమాయక ప్రజలను నమ్మించి, అనారోగ్యంగా ఉన్నవారిని, సంతానం లేని వారిని టార్గెట్ గా చేసుకుని ఓ వ్యక్తి కొంతకాలంగా దుమ్ముగూడెం మండలంలో కొంతకాలంగా తిరుగుతూ, భూత వైద్యం చేస్తానని, భూతం పట్టిందని ప్రజలను నమ్మించి అట్టి భూతాన్ని తరిమికొట్టేందుకు 5000 ఖర్చు అవుతుందని నమ్మించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడు. కొన్ని రసాయనాలను




వాడి ప్రజలను మోసం చేసేవాడు, ఇందులో భాగంగా పసుపుకు వాషింగ్ సోడా కలపగా వచ్చే ఎరుపు రంగును ఆసరాగా తీసుకొని, మీ ఇంట్లో భూతం ఉందని లేదా దీనివల్ల నీకు అనారోగ్యం ఉందని నమ్మించి డబ్బులు వసూలు చేసేవాడు. ఆ ప్రాంతంలో తిరుగుతూ సంతానం లేని వారిని,అనారోగ్యంగా ఉన్న వారిని గమనించి సంతానం కలిగేలా చేస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేసేవాడు. అతని ప్రవర్తన పై అనుమానం వచ్చిన స్థానికులు మోసగాడని గ్రహించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ వ్యక్తి ని అదుపులోకి తీసుకొన్న దుమ్ముగూడెం పోలీసులు విచారించగా ప్రజలకు అతను చేసిన మోసం చేసిన తీరును పోలీసుల వద్ద ఒప్పుకున్నాడు మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని సత్ప్రవర్తన కొరకు దుమ్ముగూడెం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు బైండోవర్ చేసారు. ప్రజలు మూఢ నమ్మకాలు నమ్మవద్దనీ. ఇటువంటి అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దుమ్ముగూడెం పోలీసులు విజ్ఞప్తి చేశారు.